


సింహపురి ముద్రాక్షరశాల, నెల్లూరు.

1924.

0-3-6



ఉపోద్ఘాతము

అనేకజన్మములందు [illegible] పాపపుణ్యములను తెలియఁ [illegible]
[illegible] ఆత్మా[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible], [illegible] [illegible]. [illegible]
[illegible] [illegible], [illegible] [illegible] మనము [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] మా[illegible]
[illegible] [illegible] [illegible] [illegible]

మూలిన శరీరమును పోషించుటయును తర్వాత యీపాపపుణ్యములను విడచి యితరజీవులతోపాటు చనిపోవడమున్ను విచారించగా మృగ పశుపక్షిమి కీటకములతో సమమని చెప్పుటకు యేమిన్ని సందేహము లేకున్నది. అట్లయిన మనపూర్వులు నరజన్మ శ్రేష్ఠంబని చెప్పినమాట ఉత్తవపునా లేదు, యెట్లనగా వ్యాసులు వాల్మీకులు వశిష్టులు భరద్వాజులు గౌతములు అత్రిజనకజ విభీషణ ప్రహ్లాద అంబరీష శుక శౌనక పరీక్షిత్తు ఖట్వాంగద రుక్మాంగద అర్జున విశ్వామిత్ర అగస్త్య అజామిళ శబరి కుచేల భృగుడు మృకండుడు హనుమంతుడు గయుడు సానందుడు కణ్వ గాంగేయ బలి నారద తుంబురుడు మొద లుగాగల పూర్వపు మహానుభావులు గాక యిటీవల కలియుగములో ప్రసిద్ధిజెందినమహానుభావులు బ్రహ్మంగారు పోతులూరయ్యా సిద్ధయ్యా మస్తాను హజరత్తు మీరయ్యా పెద్దదాసు రామదాసు కబీరుదాసు కమాలుదాసు కాళిదాసు చిక్కయ్యా శంకరుడు సారంగధరుడు వెంగ మ్మగారు వేమనగారు యీశ్వరమ్మగారు గోవిందమ్మగారు నాసరు గారు జ్ఞానానందులు సత్యానందులు నిత్యానందులు సదానందులు సక్కుబాయి మీరాభాయి రామాభాయి గోవిందయ్యా గోరాభాయి మొదలుగాగల యిటువంటిమహానుభావులు యికనెందరో కోట్లకొలది నిత్యానిత్యమును విచారించి జగవ్యాపకమైన పరమాత్మని స్వరూప ములో ఐక్యసంధానులయి తరుగులేని నిత్యానంద పరిపూర్ణామృతమును పానముచేయుచున్నారట యిన్నిజీవులున్నా మనుజులే మోక్షము జెందిరి. గాని యితరజీవులేవియును మోక్షమును జెందినట్లు [illegible] లేదు గాని యిప్పుడు మనకండ్ల యెదుటగాని చూచినవారు [illegible] లేదు యెవ్వరు చెప్పనులేదు. గాన నరజన్మమే మిగుల శ్రేష్ఠంబని చెప్పుటకుచెల్లినది గనుక నరులు విచారించవలసిన దేమనగా యొక్కటి మనము మన కండ్లయెదుట యొకస్త్రీ గర్భమునుంచి మరియొక

బాలికయో బాలుడో వచ్చుటను చూచుచున్నాముగదా ఆబాలు డు యాగర్భములోనికి నెట్లువచ్చె నాగర్భముచేరకమునుపు యెచ్చట నుండెను. తల్లిగర్భము చేరనంతగదా శరీరమువచ్చి రూపమాయె తత్పూర్వము నాతనికి రూపమెట్లుండెనో పోని అట్లేకదా మనము మన తల్లి గర్భములోనుంటిమి. మనము మన తల్లిగర్భమునకు రాకముం దెక్కడనుంటిమి సరే పుట్టితిమి బాల్యమందున యేమియు తెలియక మందునేల తర్వాత యవ్వనంబున పడకామ మోహములచే నిండి యుండనేల కౌమారమున సంసార జలధిలోపడి ద్వంద్వాద్వందములు గారాగారములు సుఖదుఃఖములు కలిమిలేములు మొదలుగాగల యాశలోపడి యేడ్వనేల వార్ధిక్యమున శరీర అవయవములు బలహీన మై విషయ సౌఖ్యంబునేమియు నందక పరసుఖమింతైనలేక చచ్చెద నేమోయను భయముగలిగి మృత్యువునకు దండముబెట్టుచు యిదికపట నాటకంబని తోచక యిట్టి దుస్తరమయి దుఃఖస్వరూపమైనట్టి దియు నైన యీబ్రతుకే కోరుచు యీశరీరమును విడుచుటకు యిష్ట పడక కష్టపడనేల యిట్లుండగనే కాలపరిమాణము పూర్తియై చనిపో యెను. యీశరీరము మన్నునో లేక అగ్నిలోనైనను కలిసిపోయెను. యాశరీరములో యుండియున్న జీవియెందుబోయెను. యిట్టిమర్మము తెలిసినవారే మానవులు లేకుండిన దానవులట యిట్టిమర్మ మెరింగిన వారే మనుజులు లేకుండిన దనుజులట యిట్టిజ్ఞానము వహించినవారే నరులట లేకుండిన తరులట యిట్టిమాయనువర్జించి సాధించిన మహాను భావులకు నిత్యసుఖమట నిత్యానందమట నిత్యమంగళమట యిట్టిబూట కమును వర్జించలేక తిరిగెడి మూఢాత్ములకు నిత్యదుఃఖమట నిత్య నరకమట నిత్యవ్యసనమట.

సత్యము. సత్యము. సత్యము.

గ్రంథపోషకులు

[illegible] కోట్పూరు
[illegible] గ్రామం.
[illegible] గారు
[illegible] గారు
[illegible] గారు
[illegible].
[illegible] గారు
[illegible] గ్రామం
[illegible] గారు
[illegible] గారు
[illegible] గారు
[illegible] గారు
[illegible] గారు
[illegible] గ్రామం
[illegible] గారు
[illegible] గారు

[illegible]
[illegible] గ్రామము
[illegible] గారు
[illegible] గారు
[illegible]
[illegible]
[illegible] గారు
[illegible] గ్రామము
[illegible] గారు
[illegible] గారు
[illegible] గ్రామము.
[illegible] గారు
[illegible] గ్రామము.
[illegible] రామిరెడ్డిగారు
[illegible] గ్రామము.
నిశంగి అంకమ్మగారు
[illegible].
పాటూరు సుబ్బరామయ్యగారు



ఓం.

శ్రీ గురుభ్యో నమః

నారాయణార్య శతకము

సీ॥ శ్రీమీరమాస్గురు సేవింతు సేవింతు
భజియింతు పితరుల పాదములను
విఘ్నేశ్వరుని మది వినుతింతు వినుతింతు
శరణుజేసెద తల్లి శారదాంబ
వేదాంత పండితులాదికవుల భక్తి
మాకులితరకముల మ్రొక్కువాడ
ప్రాసంబు యతిగణపదమే నెరుంగను
తప్పులెంచెదమన్న ఒప్పులేదు

తే॥ కానదయయుంచి నా మీద కరుణ జూపి
పదమునకు నర్థభావంబె పారజూచి
తప్పులుండిన దిద్దకే దైవమనుచు
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥

సీ॥ జగతిలోపలనుండు జనసంఘమునకెల్ల
నరయపాదము బెట్టి యభినుతింతు
క్షితినలోపలనుండు స్త్రీపురుషులకెల్ల
సాష్టాంగములుజేసి సంతరింతు
మహిలోనగలయట్టి మనుజవరులకెల్ల
తగప్రణామంబులు తనియనిడుచు
తలపైనిజన్మించి వెలయుజీవులకెల్ల
వందనంబులుజేసి వేడినుతింతు
తే॥ అవనినినుండు జలఘటము లన్నినిండె
అటులపరమాత్ముడీ ఘటాలన్నినిండె
వేరులేదుజ్ఞానంబు విదువృమనగ
ఆత్మసమ్మృతి నారాయణార్య నిన్ను॥ 2
సీ॥ నినువేడినావయ్య నను గావరావయ్య
నీదాసుడనుబ్రోవు నీకుశరణు
కడతేర్పరావయ్య కారుణ్యమీవయ్య
కాపాడవేమయ్య ఘనుడశరణు
నీదాసులను నేల నీకెంత రాపేల
నాపాలవాలోక నిధిశరణు
ఆనందమునుగూర్చు అనలంబుచల్లార్చు
అచలంబుచేకూర్చు ఆర్యశరణు
తే॥ దుఃఖజాలంబులందోర్చు దొరవుశరణు
నిర్మలానందహృదయుండ నీకుశరణు
జగము సమముగజూచునో స్వామిశరణు
ఆత్మసమ్మృతి నారాయణార్య నిన్ను॥ 3

సీ॥ నారాయణా నిన్ను నమ్మియుండినగదా
దుఃఖస్వరూపంబు తొలగిపోవు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
యెన్నడులేవట్టి యెఱుకగలుగు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
దాసులహృదయంబు తాపమణగు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
పాపపుణ్యములు వేఱు పఱచగలుగు
తే॥ కాచి రక్షించ మీయట్టి ఘనుడు లేడు
పూని కడితిమఱుసారి పుట్టకుండ
పదవిదయచేయుమయ్యా మీపాదమాన
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 4

సీ॥ నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
మనసు నేకముజేయు మార్గమేది
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
దొంగలార్గురిబట్టె త్రోవయేది
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
కర్మకాండముయొక్క క్రమమదేమి
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
పుట్టుగిట్టలసంది గుట్టుదెల్పు
తే॥ హోమకర్మము గాని నా కెప్పుడైన
ధనధాన్యముమీదనే తగులమునకు
భార్యపిల్లలపై భ్రమ వ్యసనమునగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 5

సీ॥ పెద్దలంచును నేను బెట్టినట్టులకాదు
నిలుకడగా మది నిలుపవలయు
చల్లితిమని చేను చల్లినంతనె గాదు
కనిపెట్టి కలగర్లు గట్టవలయు
తడిపినంతనె గాదు తగులు కాలమున దాని
తిన్నతిన్నగా కల్పు తీయవలయు
తీసినంతనె చేని త్రోసివేయగరాదు
కాచియుండిన పొట్ట తరుకుకొను

తే॥ పిన్న తీసియుపండిన వెనుక తాను
పేదవారికి భిక్షము పెట్టినట్లు
సాధుసేద్యంబు యీతీరు సౌఖ్యమనగ
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥

సీ॥ పరకాంతలను జూడ బహుసంభ్రమంబాయె
పరసొమ్ములను దోడి బెల్లమాయె
పోయెపోయెను మతి పొలిమేర దాటెను
మతిలేకయున్నాళ్ళు వెతలబడితి
సత్యంబు యెక్కడ సాధించగాలేక
అజ్ఞానతమసమునా అణిగియుండె
యెన్నన్నిన్నటి బోధ యున్న దెరుగను స్వామి
పారిపోయెడి మతి బట్టుబడియె

తే॥ యిట్టి యానందమును నేను యెన్న దెరుగ
మీరు చెప్పిన యాజ్ఞకు మిగిలినడువ
నిఖిలమును జూపు గురువులు సేవయందు
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥

సీ॥ నీతివాక్యము నోట నిలిచి చెప్పని వాని
జన్మంబు జన్మమే జగతిలోన
భక్తిమార్గము లేక భాగ్యముండిన వాని
జన్మంబు జన్మమే జగతిలోన
గాయత్రి మంత్రంబు ఘనత తెలియని వాని
జన్మంబు జన్మమే జగతిలోన
తల్లిదండ్రులమాట దాటెడి వందుల
జన్మంబు జన్మమే జగతిలోన

తే॥ తెలియనటువంటి వారికి తేటపడదు
దీని భావమ్ము నెరిగి దివ్యాచరులు
పరమపదవిని జెందంగ పాత్రలనగ
ఆత్మసమ్మతి నారాయణార్య వినుమ 8

సీ॥ నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
సామవేదము నీవు చదివినట్లు
నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
నిలయజుర్వేదంబు నెంచినట్లు
నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
ఋగ్వేదంబు చదివినట్లు
నారాయణుని బోధ నమ్మియుండిన చాలు
సకల పూజలెరంగి సలిపినట్లు

తే॥ వాదమేలనథర్వణ వేదమిదియె
అనుచు పెద్దలు నీరీతి ననతిరయ్య
నిశ్చయంబుగ మననుసు నిల్పలేక
ఆత్మసమ్మతి నారాయణార్య వినుమ॥ 9

సీ॥ అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
అష్టమదముల భేద మంతె గాని
అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటియే
షడ్గుణంబులు లేక యిమసిపోవ
అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
పంచేంద్రియంబులు భక్ష్యమైన
అజ్ఞానియొకటిరయే నజ్ఞానియొకటిరయే
మానాభిమానముల్ మాయమైన

తే॥ జ్ఞాని అజ్ఞానియొకటియే జ్ఞాతవేరు
దేవముదాల్చ అజ్ఞాని వెతలనివిసెవు
భాష నేర్చిన బాధలు బాయవనగ
ఆత్మవిస్మృతి నాకాయె నాత్మనిష్ఠ 10

సీ॥ ప్రాణనాధునిమీద పంతగించినసతి
యమునిచేతులయందు యాతనొందు
ప్రాణనాధునిమాట పాటించదనపట్టి
శారీరకష్టంబు శాపడెరుగు
ప్రాణనాధునిబట్టి పలుమాటలడిగిన
కామ్యకాలున చిత్రగుప్తుడెరుగు
ప్రాణనాధునిమది పాలించకీయని
మగువజేసిన మేలు మరటపాలు

తే॥ యీవిదలందరయగూడి యొకరికొకరు
తెలిపికొనుచును శాంతంబు దెప్పుకొనుడు
ప్రాణనాధుడె దైవంబు భామకనగ
ఆత్మవిస్మృతి నాకాయె నాత్మనిష్ఠ॥ 11

సీ॥ కల్లులొ త్రాగుచుఁ జిప్పి కోళ్ళను వండించి
భక్షించు బహుదొంగ భటవలకును
చిన్న పెద్దలమాట చెవిబెట్టకల్లుడు
చీట్లాటలాడిన చెనటులకును
వేసారకల్లుడు వీసానికొక్కొక్క
సారాయి త్రాగెడి వ్యసనములకు
ఆయాసముమతేక అల్లవాటువిడరేక
• పరకాంతలనుగోరు పాపులకును

తే॥ విడువబోవదు దుఃఖముసిరి వెళ్ళదు
వీరముఖమును వీక్షించు వారికెప్పుడు
దుఃఖశమనంబు చెప్పుడింకేదోచునగ
ఆత్మసమ్మతి నారాయణాచార్య నిన్ను॥ 12

సీ॥ ఇన్నియుగంబులు నెట్లుగడిచెనో
కలియుగంబును నేను గాంచినాను
ప్రథమపాదమునందే భయముగల్గెను నాకు
మంచిజన్మమునిచ్చి మంచిదావు
కోరకున్నను గాని వైరంబుగల్గెను
బందుకోనుటకింట భయముగలుగు
వేగులేచినవ్యాధి విధవిధ ర్తులెకాని
వేదకుత్తులపట్లేవ వినగరాదు

తే॥ మంచివారికి మర్యాద మానుకొనెను
మాయమాటలు నిలయుందు మంచివ్యాధి
కల్లలాడుచు కాలంబు గడపలేక
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను! 13

సీ॥ రామనామము నోటరానట్టి రంగమ్మ
చెంగమ్మ సెన్నికల్ చేయుచుండు
అచ్చమ్మ పిచ్చమ్మ ఆదెమ్మ మాటలు
అన్నమైనను లేక అడగలరు
పోలమ్మ రామమ్మ పొయ్యికాడంజేరి
కొంటెగానిమాట లూ కొట్టగలరు
కొంటమ్మ అవల కోటమ్మ యీవల
కనుసైగతో మాట కానగలరు
తే॥ మంచిసెబ్బరలే నట్టి మాటలెల్ల
లోభమే గాని యుండదు లాభమనగ
చూచిచూచియు యెన్నాళ్ళు సుఖములేక
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥ 14
సీ॥ శాంతంబుగానోట శంకరాయన్నను
నారాయణాయన్న నర్థమొకటె
కేశవాయనుపల్కు గేరిచెప్పినగాని
హరిహరి యనుమాట అర్థమొకటె
పరమాత్మతేజంబు భావమందుననిల్పి
మననము సేకము జేయు మాన్యులకును
పల్కువేరగు గాని పరమార్థమొక్కటె
మతములెన్నిలస నృతులకెల్ల
తే॥ యెందుజూచిన చైతన్య మెరుకచేత
భేదమింతైనలేకయే బాధలేక
వెలయుచున్నారల మది వెతలుమాని
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥ 15

సీ॥ [illegible] నిండియుండినవాలు
పసిమి [illegible] పట్టుబట్ట
[illegible] నిండియుండినవాలు
[illegible] మెఱుఁగు [illegible]
[illegible] నిండియుండినవాలు
[illegible] ప్రవాహ
[illegible] నిండియుండినవాలు
[illegible] పెంపు [illegible]
తే॥ [illegible] గాని
[illegible] గాని [illegible]
[illegible] పంటివయ్య
అబ్బురమ్మిత్తి నారాయణ [illegible] నిన్ను ॥ 16
సీ॥ [illegible] దట్టి
[illegible] బట్ట [illegible]
[illegible] కండి
[illegible] మండి
[illegible] మందార [illegible]
[illegible] మమ్ము
[illegible]
[illegible] నన్ను
తే॥ [illegible] నిగను
[illegible] భూ [illegible] ము
[illegible]
[illegible] మిత్తి నారాయణ [illegible] న్న 17

సీ॥ అరయాంగసంసార మగ్నిచందముగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుదు
పరకాంతలనుజూడ భయముగల్గనుగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుదు
జీవహింసయుజేయ చేతులాడవుగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుదు
పెద్దలసేవయే భాగ్యముగోనుదురుగా
గురుబోధవిన్నట్టి గుణాలు చెప్పుదు।
తే॥ గురుప్రబోధలువిన్నట్టి గుణాలునెల్ల
నిట్టిగుణాములనీయందు నిలుపవలయు
సద్గుణంబులులేని దుస్సాధ్యమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 18

సీ॥ రామనామమునోట రాబల్కవెల్లను
నిలకడగామది నిలుచుకొరకె
జపమాలమంత్రంబు త్రిప్పగోరుటనెల్ల
నిలకడగామది నిలుచుకొరకె
శివరాత్రిపండుగల్ చేయుచుండుటనెల్ల
నిలకడగామది నిలుచుకొరకె
దానధర్మంబులు తగజేయుటెల్లను
నిలకడగామది నిలుచుకొరకె
తే॥ కోర్కెలోనుండుమనసున కోమునకొదువె
కోర్కెలేనట్టిమనసుకు కొదువలేదు
కొదువలేనట్టిపదవిని గోరనావె
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 19

సీ॥ నారాయణాయంచు నోరు నొవ్వఁగ కాదు
ఘనవేదశాస్త్రముల్ గూర్చి తాల్పఫలము
నారాయణాయంచు నాలుకాచిన కాదు
ఘూర్ణితేంద్రియ పాపేక్ష కర్పణయు
నారాయణాయన్న నానబ్రముగాదు
శర్వంబునానును గా పాడకలను
నారాయణాయన్న సాయాయముగాదు
త్వత్క్రియమునుగాంచి తరుచువలయు
తే॥ యోగుల్ఫు వలపాదదారంగముల సాగరపోవ
జయకైబ్రహ్మంబ్బంటుచున సాపమేంచు
యిదిగోసమగనసభావంబు యెటువెన్నగ
ఆత్మసమ్మతి నారాయణాఖ్య విన్న 20

సీ॥ నారాయణా నిన్ను నమ్మినందుకు నేను
నష్టిపడనిసేవ న్యాయమయ్యె
దైవంబునీవంచు దనదన్నపోరు దాని
నిటుచేయనాయునుగ నేమితప్పు
తలిదండ్రిని నీవంచు తనుపాపమూలన్నమ్మ
తనయునినిటుచేడ తప్పదేమి
తనయునియందున్న తప్పులుసైకింప
తండ్రికిచెల్లునా దారిలోప
తే॥ తనయునెపనేనైన తప్పులున్న
తక్షణంబునశిక్షించ తండ్రిగురు
నీవువిచినవిడలేను నిన్ను నేను
ఆత్మసమ్మతినారాయణాఖ్యవిన్న 21

సీ॥ లేలేదు లేవయ్య లేదుండెపోవయ్య
యీరీతియగసంగ రొరగలేదు
చెడ్డవాడనుకుంటె చెప్పవోవగరాదు
చెప్పిపోయినదేమి చేయువాడ
తండ్రికిసదుగడు తనయులుండినగాని
యొచ్చుగలుగుమది నెంచబోడు
యింతయేలనునాదు నస్త్రమిటులుండె
మాయందువిరాళి మనుతగలు

తే॥ మరుపలేనయ్య నీరూపు మానసంబు
కరుణజూడుముమాయందు కనలినయ్య
నీదునామంబుపానంబు నిత్యమనుచు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 22

సీ॥ అష్టమదంబులు అంటియుండినగదా
ననుగావమనినిమ్ము నమ్మగలిగె
షడ్గుణంబులు నన్ను సంప్రచుండగగదా
ననుగావమనినిమ్ము నమ్మగలిగె
మానసనులనన్ను ముంచుచుండగగదా
ననుగావమనినిమ్ము నమ్మగలిగె
పంచేంద్రియంబులు చంచలించగగదా
ననుగావమనినిమ్ము నమ్మగలిగె

తే॥ వీనినడుమను నేజిక్కి వసుగుచుండి
యెటులచూచినదుఃఖంబు యెక్కువాయె
చేదుకోవయ్యనీచెంత చేరియుందు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 23

సీ॥ పక్వాన్నంబులు లేని పారణంబున కెవ్వు
చవిలేదు కాబట్టి చనరయిటకు
మాపాలు లేని ముదిపేరణీ కెవ్వు
చవిలేదు కాబట్టి చనరయిటకు
అప్పుపంబులు అంటని కెవ్వు
చవిలేదు కాబట్టి చనరయిటకు
వాదసంఘము లేక పట్టుసేయరెవ్వు
చవిలేదు కాబట్టి చనరయిటకు
తే॥ ఆయయగంబియొ పానకంబు సెసినారు
పాలమీగడను నాపేక్ష సరిగబోయు
కొంచమాదగ పాలసే యెక్కు జనగ
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను 24
సీ॥ చూపితే బ్రహ్మంబు చూపంగవలెగాని
వేరు మాపులు చూప వెఱ్ఱితనము
నడవితే గురువెంట నడువంగవలెగాని
వేరు బాటల నడ్వ వెఱ్ఱితనము
ఆడిన సత్యంబు లాడంగవలెగాని
వేరు మాటలు నాడ వెఱ్ఱితనము
పాడిన తత్వంబు పాడంగవలెగాని
వేరు పాటల పాడ వెఱ్ఱితనము
తే॥ వినగవలెనన్న సద్బోధ వినగవలయు
చనగవలెనన్న చక్కగా చనగవలయు
నమ్మవలెనన్న గురుమాట నమ్మమనగ
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను 25

సీ॥ పరకాంతల నినంత భ్రమపడి చెడుమది
గురుపాదములు నమ్మి కుదురుబోదు
సత్యంబు చెప్పను సంకోచపడు మది
గురుపాదములు నమ్మి కుదురుబోదు
అన్నదమ్ముల నెంచు ఆపేక్ష పడు మది
గురుపాదములు నమ్మి కుదురుబోదు
పరులను దూషించు పనికి పూనిన మది
గురుపాదములు నమ్మి కుదురుబోదు

తే॥ జీవరాశిని సమముగా భావమెంచు
మనము తప్పక బ్రహ్మంబు మార్గమదియు
యితరమార్గంబులన్నియు నెంచుకొనగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను 20

సీ॥ పతిగమల్ పాడుచు సంచలించెడి మది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
యిరుగుపొరుగుల పోరు విని సంబ్రపడు మది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
తనకు మించిన పనికి త్యాగపడు నా మది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
కష్టమొచ్చిన వేళ కలత జెందెడి మది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు

తే॥ నిష్ఠగలిగియు నీయందు నిలుపు మనసు
యిట్టి విషయంబులన్నియు విడిచిపెట్టి
యేకదృష్టిని మనసుకు యెరుగజేయ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను

సీ॥ స్థూలదేహంబునిం చూడంగ లేదాయె
సూక్ష్మదేహమునిన్ను జూడలేదు
కారణదేహంబు కానంగలేనైతి
జాగ్రతినీరూపు చాటలేదు
స్వప్నంబునీపేరు వచియింపలేదాయె
ఆమరూపమునుసుషుప్తి తగిలబోదు
యింకెన్నిమీరూపు లెంచగ వేమయ్య
యేలాగు వెతకితే దొరకపడును

తే॥ యిన్నిలేనట్టిమూర్తంబు యేమొయదియొ
తన్నుమొనగతురీయంపు తత్వమనుచు
నాకు జెప్పంగ మీపై మనంబునుంచి
ఆత్మసమ్మృతి నారాయ ణార్యనిన్ను 28

సీ॥ గ్రంథంబులన్నియు కలయచూచినగాని
గురువుచూపినబాట గురుతుగాదె
వేదంబులన్నియు వెతికిజూచినగాని
గురువుజూపినబాట గురుతుగాదు
సకలశాస్త్రంబులు చదివిచూచినగాని
గురువుజెప్పినబాట గురుతుగాదె
గాయత్రిమంత్రంబు ఘనభావమునుజూడ
గురువుజూపినబాట గురుతుగాదె

తే॥ మనసులోనుండుమర్మంబు మానలేక
వెదకిసాధించ నేమియు వేరులేదు
వేరుచలనంబులన్నియు వెరపటన్న
ఆత్మసమ్మృతి నారాయ ణార్యనిన్ను 29

సీ॥ తిథివారనక్షత్ర తెరదీసివేయగా
సమరసభావంబు సరళిగాదె
గొప్పకొద్దులనెడి గోడడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె
తూర్పుపడమరయను మార్పులేకున్న
సమరసభావంబు సరళిగాదె
మానాభిమానమను మడుగడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె

తే॥ యివియెమాయకుహేతువై వెలయుచుండు
జరుగవలెనయ్యయివిలేని స్థానమునకు
విడుబోక నఘనమంచు యెఱుగజేయ
ఆత్మసమ్మితినారాయ ణార్యనిన్ను 30

సీ॥ భార్యపిల్లలమీద భ్రమలియుండునుకొంత
సొమ్ములులేవంచు సొలయుకొంత
భూములులేవంచు పొరపాటుసనుకొంత
గొడ్డుగోదలచింత గొడవకొంత
యిండ్లులేవనికొంత యైశ్వర్యంబుమరికొంత
ధనములేదనికొంత ఘనముకొంత
గురువుదొరుకకకొంత గురినిల్వకనుకొంత
చిత్రంబులనుకొంత చిక్కుకొంత

తే॥ కొంతకొంతంచునిదిజీవ కొల్లబెట్టి
మనసుయీరీతిచెప్పుచు మాపుగడపు
పగలుయీరీతిజెప్పియు పాడుచేయు
ఆత్మసమ్మితినారాయ ణార్యనిన్ను 31

సీ॥ గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
దేహమేతానను దిగులుదొలగు
గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
సంసారచింతలు సమసిపోవు
గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
నేనుజీవుండను నెట్టివిడుచు
గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
బ్రహ్మంబునేనను భక్తి గుదురు

తే॥ గతభవంబునజేసిన కర్మవలన
గుణములన్నియుసరిగాను కూటమగును
కొరవగుణములుగురియందు కుదురవనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను ౨౨

కనకంపుగట్టయిన ఘనరాతిచట్టయిన
గుడ్డివానికిబేధ గుణములేదు
రంకునామంబొండె రామనామంబొండె
శబ్దంబుచెవిటికి సమముగాదె
పాలుగ్గైననునొండె పాషాణమొక్కటె
బేధమెరుగనియట్టి పిన్నలకును
భాగ్యంబునొండెయ భాగ్యంబునొక్కటె
మానసభ్రమగల మానవునకు

తే॥ యింద్రియంబులుమసలను యింతపేయు
మనసుమారినయుపియోగ్లు మనసుపక్షులు.
ముఖ్యమగుదానివిడుకుము ముందుయనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను ౨౩

సీ॥ పీగుగ మైబడి పేరాస నేడ్వంగ
యెల్లి పోయినజీవి కేమియెరుక
యేడ్చియేడ్చి యడుగొంతు యెండిపోవుటే గాని
యెల్లి పోయినజీవి కేమియెరుక
క్రిందమీదను పొర్లి గిజగిజలాడిన
యెల్లి పోయినజీవి కేమియెరుక
వకరికిమన మేడ్వ వైనంబు దెలియక
మనకు నేడ్చెడివారు మహినిగలరు

తే॥ జన్మలో నెల్ల మానవ జన్మ మేలు
యనుటసత్యమనుమాట మనసుకెక్క
యెట్టిమనుజుడు యెక్కవో యెరుగు కొరకు
ఆత్మనవిమృతి నారాయ ణార్యనిన్ను 34

సీ॥ ఒరులను నిందించ నెప్పుడొందురు గాని
తన్ను తా నిందించి తరచలేరు
వేరుమాపులుజూచి నెతలుకొందు టే గాని
తనచూపు తాజూచి తరచలేరు
యితరులమాటలు యెగతాళిజేసేరు
తనమాటతప్పులు తరచబోరు
యింకొకరినడత లెంచబోదురు గాని
తనవడతలో తప్పు తరచబోరు

తే॥ పుట్టినప్పుడే యీబుద్ధి పట్టుబడియే
బ్రహ్మవాసనవాస్తిలు దుర్భరములైన
సుఖముగలిగించు మనురుద్రుని చూడుమనగ
ఆత్మనవిమృతి నారాయ ణార్యనిన్ను 35

సీ॥ అలసతేమియును లేదు అరకదున్నగనాను
నీయందు మనసును నిలుపలేను
కలకాలమైనను కల్పుతీయుదుగాని
నీయందు మనసును నిలుపలేను
కొడవలిచేబట్టి కోతకోయుదుగాని
నీయందు మనసును నిలుపలేను
వళ్లునొప్పులులేక వడ్లుగంచెనగాని
నీయందుమనస్సును నిలుపలేను

తే॥ ఆశమోసముయెంగ దన్నటులగాను
అన్యమాటలుసత్యంబు అంటనట్లు
నీదురూపంబునితరము నెరుగవనగ
ఆత్మసమ్మితినారాయ ణార్యనిమ్ము ౩౬

సీ॥ యీనకొండఅంకమ్మ యీదూకపోలమ్మ
ముందరిపాటెమ్మ ముంగరమ్మ
కనకదుర్గాంబమ్మ గట్టుకొండాలమ్మ
గంగమ్మకాకమ్మ గంపలమ్మ
చెంచుకాటేరమ్మ చెలగికల్గోలమ్మ
నరయపిట్టాలమ్మ నాగలమ్మ
మహాలక్ష్మిమహామ్మాయి మారమ్మచౌడమ్మ
పిల్లలకాటేరి పిక్కాలమ్మ

తే॥ యిట్టిదేవతలెల్లను యిలనుచేర
చిక్కనానయ్యాచిక్కన చిలుకరీతి
దిక్కుదెలియక దైవాల దేవుడనుచు
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను ౩౭

గురుబోధయైనగాను కుక్కలగువులుగావు
యెండసోకినతోడ వెనుకవెరుగ
గురుసేవయైనగాను గుణమెంచవలెజీవ
తిరిపెగాండ్లను గాదు తిప్పికొట్ట
గురుభక్తియైనగాను గుండెలదురునుజీవ
పల్లిచీమలగాదు పరిపిచంప
గురుపూజయైనగాను గొప్పకష్టముజీవ
కోడిపెట్టెలగాదు గొంతుగోయ

తే॥ యెందుకుర జీవయికనైన యెరుకగలిగి
నడువవలెనయ్య హింసయే నరకమనుచు
శాస్త్రపద్ధతిచెవులకు చాటుచుండ
ఆత్మసమ్మతి వారా[illegible]న్న ౪

సీ॥ కామమా నీకింత కరి[illegible] బేల
దానులకడనుండ ధర్మమగునె
మోహమా నీవెఱ్ఱి మూర్ఖంబు నిజబోవు
పెద్దలయెడనుండ బుద్ధియటవె
క్రోధలోభములార కోరివేడెదమిమ్ము
భక్తులయెడనుండ భావ్యమగునె
మదమత్సరములార మఱవకే మీపనుల్
సాధులయెడనుండ సరసమటవె

తే॥ చాలు చాలును మీతోడ సఖ్యమనుచు
జగమునందున్న సజ్జనులజూచి
గనికదలింపు దాతనీ వనుచుకోరి
ఆత్మసమ్మతి శాస్త్రీయ కార్యనిమ్న॥ ౪౧

సీ॥ నీళ్లలోపల చేప నీరుగానదకినయట్లు
వెదుకనేల నిదేవు నెఱిమనస
వెన్నచేతనున్నను వెదుకనేతికియేల
కరగబెట్టగ [illegible] గాదమనస
స్వల్పగుణములు విడక నిల్పలేకను యాశ
పరముదెలియగలేవు పందమనస
శిష్టగుణములనీవు చెందివేరుగలేక
తిరుగులాడక్షేవ [illegible] తిక్కమనస

తే॥ జలముగానక మృగజల చనగుంటెల్ల
తిరిగి తిరిగియు నడుమున్న విసుగుజెంది
కాలమంతయు గనలేక గడపెదనగ
ఆత్మసమ్మతి నారాయ ణాఖ్యనిమ్న॥

వన్ను[illegible]యుత్వ్వుచిప్ప భ్రమ్మరియొంచకుజాడ
వెండియంచును భ్రమయ వెండియగునె
యెండగాయుచుమండ యెండమావులజూచి
నీరుగాభావించ నీరునగునె
సౌభాగ్యమున్నట్లు స్వప్నంబులోగన్న
నిదురలేచినతోడ నిజముయగునె
దారిలోపడియున్న త్రాడుతొక్కియు సర్ప
విషమెక్కనని చెప్పి వెఱవనిజమె

తే॥ భ్రమయొలేకున్న కలదంచు తలుకగలిగ
భ్రమయె బయలందు మున్ముందు ప్రభవమొందె
భ్రమయులేకున్న బయలకు బయలెయనగ
ఆత్మసమ్మతి నారాయ ణాఖ్యనిమ్న

సీ॥ తల్లిదండ్రులచేత తనువుద్భవించెనో
తలచరా తలిదండ్రి దైవమనుచు
తలిదండ్రిలేకున్న తానులేడాయె
తెలియరామర్మంబు తేటపడగ
తలిదండ్రులెందుకో తనయులెందుకో చూడ
యెందుకీయేర్పాటు యెరుగరాదు
యెందుకు సుఖదుఃఖ మెందుకు జన్మంబు
అన్ని సంశయముగదా అపుడేయు

తే॥ యిట్టి సందేహమంతయు విడచిపెట్టి
పుట్టిధైర్యంబు మనసందు గడియబట్టి
గురువు దరిజేర మోక్షంబు దొరకుననగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 42

సీ॥ కల్లుత్రాగెడి దుష్ట కర్ముండు కర్ముండు
గడచునా యమలోక గతులుగాక
పారాయిపూరించు చపలుండు చపలుండు
పోవునా యమలోక పురముదాటి
పరస్త్రీలగోరెడు పాపుండు పాపుండు
కదలునా యమలోక గమెడిదాటి
నాపాటిలేరనెడి నరపశ్వు నరపశ్వు
నడచునా యమలోక నరకమిడచి

తే॥ దుఃఖమిూకాల్గు యమలోక దూతలయ్యా
వీటివిడిపించు వీలును తెలుపరయ్యా
వీటివిడిపింత యమునికి తెలుపదనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 43

సీ॥ గురువుల నిందించు కుటిలుల కెరుకరో
పరమగూఢంబైన పరమపదవి
పెద్దలనిందించు పందుల కెరుకరో
పరమాత్మయనునట్టి భావమెరుగ
యతులను నిందించు యెలుకలకు యెరుకరో
పరబ్రహ్మమనునట్టి పరమబయలు
వేదదూషణజేయు వెధవలకెరుకరో
సాధుల ఆనంద సౌఖ్యపదవి
తే॥ తారతమ్యంబు దెలియని తామసులకు
యెముడు వలవేసి యున్నాడు యెరుగరయ్య
నమ్మ నామాట న్యాయంబు ననుచు దెల్ప
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిమ్న 44

సీ॥ కొవ్వుబట్టినవారి కొరలవేయు యముండు
నారాయణాయంచు నడువరాదె
దుర్మార్గనరులను దుండించును యముండు
నారాయణాయంచు నడువరాదె
కోపంబుగలవారి కోదండమేయించు
నారాయణాయంచు నడువరాదె
జారచోరులబట్టి చేరంపములగోయు
నారాయణాయంచు నడువరాదె
వేదశాస్త్రంబు లీరీతి విశదపరుప
ఫులులపమమంచు గుణముల పోల్చలేక
దిక్కు దెలియక నీవినా దిక్కటంచు
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిమ్మ॥ 45

సీ॥ శమన కింకరులతో సంసారమునుజేయ
మరగి మరచితిమయ్యో మదినిభక్తి
ఆలుపిల్లలువారె అన్నతమ్ములువారె
అక్కచెల్లెలువారె అంతుదెలియ
బాపమరుదులువారె బంధువర్గమువారె
అత్తమామలువారె అంతుదెలియ
పినతండ్రియెవరయ్యా పెత్తండ్రి యెవరయ్యా
పాల్మిస్నేహితులెవరో పారజూడు
తే॥ మంచిజ్ఞానంబుగిలయట్టి మనుజులైన
పాడుజేసియు యమపురము బంపగలరు
వేరు లేరయ్యా కింకరులు వెతుకుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 46

సీ॥ భార్యపిల్లలుయెట్లు బ్రతుకుదురనియెడి
చింతమాత్రమెగీత చెరుపబోరు
యిగ్గ పొరుగులజూచి యేచ్చుమందుటెగాని
తలవ్రాత తుడువను తరమె మనకు
కష్టమొచ్చినవేళ కడుదుఃఖపడువేళ
ముందుపెట్టినకష్ట మెందుబోను
యింతలేమిడినేను యెట్లొచ్చెదనుయన్న
పెట్టకున్నను ప్రపృత్తి పుట్టబోదు
తే॥ యిప్పుడేనుమన్న కార్యంబు యేమికద్దు
యెద్దివచ్చిన సమముగా యెంచవలయు
యిప్పుడైనను సుగుణంబు యెఱుగుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 47

సీ॥ యెముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ఆలుపిల్లలునీకు అడ్డపడరు
యెముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
తప్పించబోరన్న తమ్ములెవరు
యెముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ప్రాణస్నేహితులడ్డ పడగబోరు
యెముడు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
తప్పించరారయ్య తల్లిదండ్రి

తే॥ యొకరిమీదను యాపేక్ష యొకరికేల
కర్మశేషంబు యీతీరు గలిగెగాని
నీవు నిజమని నమ్మకు నిక్కమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥

సీ॥ కోటికిపడిగెత్తి గొప్పబొందినగాని
మనసుతృప్తినిజెంది మానుకోనదు
వేదంబులునునాల్గు సాధించిననుగాని
మనసు[illegible]ప్తినిజెంది మానుకోనదు
భూపతియైబుట్టి భూమునేలినగాని
మనసుతృప్తినిజెంది మానుకోనదు
గొప్పగాబంగారు కొండలు దొరకినా
మనసు తృప్తినిజెంది మానుకోనదు

తే॥ మనసునకుచాలు భాగ్యంబు మహినిలేదు
పరమ ఆనందమును.కూర్చు భాగ్యగురువు
దరినిజేరిన మనసుకు తనివియవగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 48

సీ॥ అన్న వస్త్రములుగల్గ అణగియుండ దేమది
మురుగుగొలుసులటంచు ముచ్చటించు
మురుగుగొలుసులుగల్గ మోహంబునిడబోడు
రాళ్లకమ్మలుపుడ్క రవలగోరు
కంటెకానులుగోరు ఘనపతకముల్ గోరు
చంద్రహారములాది చాలగోరు
శక్తి లేకనుపురమి చనిపోవు నేగాని
మరణంబులేకుండ మానగోరు

తే॥ అహాహ చిత్రంబుయిదియెన్న నలవిగాదు గనె
రాజ్యమంతయు రాగోరు రాకయున్న
తెలియరానట్టిదుఃఖంబు తీరదనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 54

సీ॥ ద్రవ్యంబు లేదంచు తత్తరపడబోకు
ధనమదాంధముగల్గు తాళుమనస
సౌఖ్యములు లేవంచు సొలయనేలమనీవు
యెపుడు జూచిన భయ[illegible] బెరుగుమనస
పిల్లలులేరంచు పేరాసనీకేల
మనము బుట్టగనేమి మంచిగలిగె
యశము లేదంచును అతిచింతనీకేల
మనుజుల మెచ్చుకోల్ మనకునేల

సీ॥ యిన్నిరూపంబులెత్తియు యిలనుమాయ
యొక్కనియ్యాదు అచలంబు యెరుగనీదు
తొలగి నడుకర సౌఖ్యంబు దొరకునవగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 5

సీ॥ లిఖితమయ్యెడిరుణంబు లేములొచ్చెడువేళ
అనుభవించక తీరదయ్యామనకు
సుఖదుఃఖములురెండు జొరబారు వేళలో
అనుభవించక తీర దయ్యామనకు
లాభనష్టంబులు లభ్యమయ్యెడివేళ
అనుభవించక తీర దయ్యామనకు
గౌరవంబపకీర్తి ఘటియించు వేళలో
అనుభవించక తీర దయ్యామనకు
తే॥ దైవము విధించునీ రెండు తప్పబోవు
ఒక్కతీరున కాలంబు నుండుటరుదు
ఎపుడువిడదయ్యాకర్మంబు వెవరిననిన 52
ఆత్మసమ్మతినారాయణార్యనిన్ను

సీ॥ నొసట వ్రాసిన వ్రాలు నొకతీరు గానుండ
కోరినభాగ్యంబు కూడగలదె
ముందటికర్మంబు మూలమిప్పుడురాగ
భగవంతుడిట్టిన ఫలముగలదె
అయ్యలాడెడిమాట అపహాస్యముసేయ
పాపరాశికిమంచి బ్రతుకుగలదె
పరమాత్ముడేపాటి పక్షపాతియుగాడు
నీవిచ్చినంతయే నీకునిచ్చు
తే॥ పంచభూతంబులకుపైన బరగువాడు
యింద్రియంబులచేష్టల నెరుగువాడు
రాత్రిపగలును లేనిరా రాజనంగ
ఆత్మసమ్మతినారాయణార్యనిన్ను 53

సీ॥ మట్టిగుంటను బెట్టి మన్నుగప్పెడిమేను
సబ్బుబిళ్ళలతోటి స్నానమేల
కుక్కలు భక్షించు కుక్కబొమ్మకు నేల
పట్టంచు ధోవతల్ పరుపుదిండ్లు
కట్టెపుల్లలు పేర్చి కాల్చివేసెడిమాయ
ఘటము కేలను కీర్తి గౌరవములు
నెత్తురు మాంసంబు నిండు బొమ్మకు నేల
బంగారు నగలను బాగుబెట్ట
తే॥ యేహ్యమనుచును మర్మంబు నెరుగబోరు
తెలియలేరయ్య మాయను తొలగలేరు
యిట్టిబూటక మెరుగుట యెవరొయనగ
ఆత్మసమ్మితి నారాయ ణార్యనిమ్న 50

సీ॥ తలిదండ్రులకు నెల్ల దహనకర్మలుచేయు
తనయుని కేమైన దడుపుగలదె
తనయాదువారంత తనయెదుట మృతినొంద
మనగతి యేమంచు కనగలేరె
పక్కలోనున్నట్టి బాలుండుచనిపోవ
జననికి నేమైన జంకుగలదె
పోయెపోయెనటంచు పొర్లాడుటయెగాని
యేమిచిత్రమటంచు నెరుగబోరు
తే॥ యిట్టికపటంబు గల్పించు యీశు డెవడొ
కపటమాత్రంబు యెంగెడి ఘను డెవండొ
సర్వమయుడవు నీవె సర్వంబు ననుచు
ఆత్మసమ్మితి నారాయ ణార్య నిమ్న॥ 51

సీ॥ తనువు మాంసమాయె తన్వి యెవ్వరోయంచు
తర్కించుచుండుటే తారకంబు
రూపంబు లేదంచు రూఢి తెలిసిన వెన్క
సాధించపూనుటే సాంఖ్యమగును
చెల్లనేమియు లేక చెదరకుండగ నిల్వ
అమనస్కయనగాను అదియె నమ్మ
అదియె జీవన్ముక్తి అదియె పరిపూర్ణంబు
అదియె బ్రహ్మైక్యంబు అనుట బుధులు
తే॥ ఇట్టి పరిపూర్ణ మహిమను ఎరుగు నరులు
జన్మ జన్మంబునకు గాని జరుగబోరు
నిక్కమనగను ఈబాట చిక్కుకొరకు
ఆత్మసమ్మతి నారాయ ణార్యసిన్న॥ 80

సీ॥ ముద్రలోపల బయల్ ముందుగన్పడుగాని
సర్వంబు బయలంచు చాలబోదు
ముద్రటంచును మనము మురియుచుండుటెగాని
ఎగుడు దెగ్గుకు గంత ఎత్తురీతి
వేరువస్తువుజూపు విట్టిముద్రలునేల
తనుతాను జూచుటే తగినముద్ర
తప భార్యనిడనాడి తగినట్టి పనియంచు
విటకత్తె పొందుకై వెతకినట్లు
తే॥ సుఖము లేకున్న గొప్పకు సుఖమటంచు
ఏడ్చుచున్నారు నిజమును ఎరుగలేక
బయలు కన్యంబునంతయు బాధయనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యసిన్న 81

సీ॥ కోపంబుయనియెడి ఘోరమృగముజంప
గడ్డంబు బెంచిన ఘనుడవీవె
కామక్రోధంబనెడి కాటు పులులనుజంప
కాషాయమునుగట్టు ఘనుడవీవె
మదమత్సరములను మదపు యేన్గుల జంప
రుద్రాక్ష దాల్చిన రుద్రుడీవె
మోహ లోభములను మొనగాండ్ర జతజంప
విభూతి పూసిన వీరుడీవె
తే॥ పెంచవలెనన్న గడ్డంబు బెంచవచ్చు
పూయవలెనన్న భూతిని పూయవచ్చు
నిలుపలేరయ్య గుణములు నిక్కమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 56

సీ॥ యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
వేమనార్యులుభువి వెలయగలిగె
యింద్రియంబులమత్తు హీనపరచియొగడా
బ్రహ్మంబు సిద్ధయ్య బడసె కీర్తి
యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
తరిగొండ వెంగమ్మ పరముజేరె
యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
మస్తాను హాజరత్తు మహినివెలసె
తే॥ రామదాసుడును కబీరు రమణమీర
జరుపుచున్నారు మహిమలు జగతియందు
గాన వైరాగ్యమిలయందు గాంచుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 57

సీ॥ మొంగలిపువ్వును దెచ్చి మెప్పి చేతికినివ్వ
పెట్టవలసినచోట పెట్టబోదు
పిల్లికూనను దెచ్చి ప్రియముతో బెంచిన
పాలకుండను ద్రోయు పంతమిడదు
ఉండ కుండగబోదు ఉల్లిగడ్డకు కంపు
పన్నీరు పూసిన బయలువడును
లోకవాసనయనెడి లోభంబుచేనరుడు
పరమ ఆనందంబు పొదుజేయు
తే॥ ఉల్లికంపుకు పన్నీరు నోర్చనట్లు
చల్లపాత్రను నిలద్రోయు పిల్లియట్లు
చలనమువకోడి అచలంబు తొలగుననగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥ 58

సీ॥ యేమిరా యీనటన యెంచి చూడగ స్ఫుటన
ఉత్తమాటలుగావు ఉన్నదింతె
సిరిసంపదలు గల్గి చెలగుచుండెడివేళ
బంధులే యూరూర పారజూడు
కలిమిభాగ్యము తగ్గి కష్టంబులోనున్న
యున్నట్టి బంధువుల్ ఉత్తదాయె
చేతుల కష్టంబు చేయుచుండిననాళ్ళు
సతిసుతుల్ సేకింపు జరుకుగలరు
తే॥ శక్తి లేకను కష్టంబు సైపలేక
యూతకఱ్ఱయు చేబట్టి యూగువాడు
పలుకవివ్వరు నోరెత్తి పాపమనగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥ 59

సీ॥ అరయ ముద్రలు నైదు అంటిచూడక యున్న
ముక్తి లేదని యొకడు మురియుచుండు
శాంభవి షణ్ముక్తి సారమెరిగిన జాలు
పనిలేని పొట్లని పలుకునొకడు
ఖేచరి భూచరీ క్రియసాధకంబని
పట్టువిడువకుమంచు పలుకునొకడు
మధ్యలక్ష్యముచాల మంచిదియనిచెప్పి
వాదుచుందురు మనుజ వరులుచాల
తే॥ వీటివల్లను బ్రహ్మంబు విదితమగునె
పంచముద్రల పట్టించు పరమముద్ర
ఎరుగవలెనన్న మీతయ యొదనునుంచి
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను ౮౨

సీ॥ అతిథి వాకిటజేరి అరచి భిక్షము వేడ
ఆదరించుటగాదె అచల పదవి
కొట్టితిట్టియు తన్ను కోపించువారిని
ఆదరించుటగాదె అచలపదవి
తన శత్రువులనెల్ల తనకు మిత్రులటంచు
ఆదరించుటగాదె అచలపదవి
నొప్పించ కొరులను నొవ్వకుండగ తాను
ఆదరించుటగాదె అచలపదవి
తే॥ ఇట్టి సద్గురు దరిజేర యిడును కర్మ
అట్టిగురువులు దొరకుట యరుదవంగ
నీకు అన్యము నితరుల నెఱుగలేక
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ ౮౩

సీ॥ సద్గురుదరిజేర సమసిపోవునుకర్మ
గాలిచే మేఘంబు కరగినట్లు
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
పులినిజూచిన జింక పోవురీతి
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
చీమగుంపునుయెల్లు చిమ్మినట్లు
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
అగ్నిగాల్చెడి చిన్న అడవిరీతి
తే॥ పట్టవలెనయ్య సద్గురు పాదములను
నమ్మవలెనయ్య గురుమాట నమ్మకముగ
నడచువారలకీరీతి జరుగుననగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 64

సీ॥ మోచేతికినిముద్దు మొగ్గిపెట్టగవచ్చు
తనవీపు తాజూచి తాళవచ్చు
తలవెంట్రుకలు లెక్క తరచిపెట్టగవచ్చు
చెవులతో మాటాడి చెలగవచ్చు
తలతోడ నిలమీద తానడువగవచ్చు
యెగురవచ్చును పక్షు లెగిరినట్లు
కండ్లులేకనుచూపు కానవచ్చునుగాని
యేటిలోపల యిసుక యెంచవచ్చు
తే॥ జరుపలేరయ్య జాగ్రత స్వప్నరీతి
జరిపి నటియించు జనులకు జగతియందు
యెముడు దరిజేరరాడయ్య యెరయుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 65

సీ॥ ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
బొమ్మలాటనుజూడ బోవువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
భాగవతముజూడ బరగువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
తిరుణాళ్ళకునుబోయి తిరుగువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
మొలకరాళ్ళకు సాగి మ్రొక్కువారు
తే॥ పెద్దలెందుకు యీరీతి ప్రేమతోడ
నెరుగజేసిన సౌఖ్యను యెఱగలేక
తిరుగులాడుట మనుజుల తిక్కయానగ
ఆత్మనమ్మిత్రి నారాయణార్యనిన్ను॥
సీ॥ కాంతగానైననేమి ఘనతనొందగలేదె
సక్కుబాయిగనుండు సరసులార
గాజులమ్మినసేమి ఘనతవహించదె
చిక్కయ్యనెరుగరె శ్రేష్ఠులార
బెస్తకులమునబుట్టి పేరుబొందగలేదె
కామమ్మయనునట్టి కాంతమహిని
కమ్మకులమునబుట్టి ఘనతవహించదె
కథవిల్పి లక్ష్మాంబ క్రమముగాను
తే॥ కష్టపడకున్న ఘనతను గాంచలేరు
దేహపోషణకష్టంబు త్రెంచివేసి
ఆత్మరక్షణ కష్టంబు అందుమనగ
ఆత్మనమ్మిత్రి నారాయణార్యనిన్ను॥

సీ॥ పరలోకమందున బాధలేకనుయున్న
అమ్మనా హరిశ్చంద్రు డాలి సుతుని
పరలోకమందున బాధలేకనుయున్న
పోదురా పాండవుల్ పురమువిడిచి
పరలోకమందున బాధలేకనుయున్న
సిబిమేనికండలు చెండబోడు
పరలోకమందున బాధలేకనుయున్న
కొలుచునా బుధ [illegible] నలుదు

తే॥ మనసుసాక్షికి మీరిన మార్గమెల్ల
శాస్త్రపద్ధతిమీరిన చలనమెల్ల
నరకమోరన్న నరకంబు నరకమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్న॥ ౩౩

కలిగెను సుతులంచు కడుసంతసంబేల
మరణమొందగదుఃఖ మూనమేల
భాగ్యమొచ్చెడివేళ బహుసంతసంబేల
దుఃఖమేలను లేమి దూరుచుండ
తనకు యవ్వనమందు దౌర్జన్య మేలను
ముసలితనము రాగ మూల్గనేల
వాగ్ధాటిగలవాడు వదరిపలుకగనేల
వయసు మూదిరిన పినుక వణుకనేల

తే॥ కోరినంతనె భాగ్యంబు కూడబోదు
కలుగవలెనన్న సుతులును కలుగబోరు
దారికష్టంబు యివినమ్మ తప్పయనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్న ౩౪

సీ॥ యెఱ్ఱచీమలు కోతి కెగబారినట్లుగా
యెరుగ నేరరు బ్రహ్మ మెట్టినరులు
యెఱ్ఱనీళ్ళకుచేప లెగబ్రాకినట్లుగా
యెరుగ నేరరు బ్రహ్మ మెట్టినరులు
తేనెతాగుటకొరకు తిరుగు ఈగలరీతి
యెరుగ నేరరు బ్రహ్మ మెట్టినరులు
పేదవారలుభాగ్య పేరాసబడురీతి
యెరుగ నేరరు బ్రహ్మ మెట్టినరులు
తే॥ గంజికుండకు చీమలు కమ్మినట్లు
బురదలోపల మత్స్యంబు పూడినట్లు
కష్టమనియెంచి సుఖమును గాంచవనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 70

సీ॥ బ్రహ్మ క్షత్రియ వైశ్య పరగశూద్రులటంచు
పలికె వేదమునాల్గు భాగములను
వేదవాక్యమురీతి వెలయుటనిజమైన
నాల్గుజాతులుగల్గి నడువవలయు
నడచుటలేదయ్య నాల్గువిధములుగాను
పదివేలు విధములై పరగగలిగె
యెక్కడి పదివేలు యెంచశక్యముగాదు
కోటానుకోటులై కూడగలిగె
తే॥ ఏమికల్పించె అవివేక మెంతజేసె
వేదవాక్యము తప్పునా వెట్టిగాక
పరమగూఢంబు నిదివీడ భాగ్యమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 71

సీ॥ సాలిజంగమజాంధ్ర సాతానిబల్జలు
గొల్లకమ్మలురెడ్లు కుమ్మరులును
బోగమీడిగకుర్క బుడబుక్కదొమ్మర
బండపాములయెరుక బ్రహ్మకులము
యానాదిచెంబడి యాలమకప్పలవడ్డి
కంసాలిమంగలి కమ్మరులును
బొందిలిబట్రాజు బోయసుకాలి
మాలమాదిగచెంచు మరాటిబెస్త

తే॥ రజకగంధళ్ళదాసర నిరాజ్యమందు
అరరెయీశపటనాటకం బరసిచూడ
పరగబొందెలేరు పరమాత్మయొక్కటన
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 72

సీ॥ యెలులుయేనుగపులుల్ యెనుములెద్దులంజింక
తోడేళ్ళుపందులు దుప్పలొంటె
కుక్కపిల్లులుగాడ్డె గుఱ్ఱంబునక్కలు
సీమకుక్కచిఱుత సింహములును
గొఱ్ఱెకోతులుమేక కుందేళ్ళుమెంటవల్
కస్తూరిమృగములు కణుతలిఱ్ఱి
ముంగిసముచ్చంగి ముళ్లపందియుడుత
యుడుమతొండయుబల్లి నూసరెల్లి

తే॥ అరరెయీశపటనాటకం బరసిచూడ
పరగబొందెలువేరు పరమాత్ముడొక్కడె
ఆవాడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 73

సీ॥ కాకికో వెలచిల్క కౌజుకొంగయు నెమలి
గుడ్లగూబలు గద్ద కోడిచిలువ
పమిడికంటె పిచుక పాలపిట్టలులంకి
గోరంకి కొక్కెర గూడబాతు
నల్లంచినక చిత్ర నారాయణాపక్షి
కంకణాజీరంగి కంపకోడి
గిజిగాడిసాళువ గిన్నెకోళ్ళను డేగ
పొట్టిబాతులుగువ్వ జోరవణను

తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగబొందలు వేరు పరమాత్ముడొక్కడే
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 74

సీ॥ వెలగవేపియు వేప వెదురు చింతయు ఝువ్వి
మఱ్ఱిదిర్శనమునగ మామిడవిశె
చందనముచందనము చౌకబూరగ మద్ది
పొన్న పొగడ నిమ్మ పునుగుజామ
టేకిటూకియుతుమ్మ టెంకాయకుంకుడు
నేరేడుమారేడు నెద్దివద్ది
పనసరేగునుతాడి పచ్చారిగన్నేరు
అరటియీతయువిప్ప ఆరెగొట్టి

తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబులొక్కటే ఫలితమేదు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 75

సీ॥ గుడ్డిమూగఘుఃకుంటి గుజ్జారితనమును
చెముడుః నడ్డియుగూను చిట్టిలలు
యెచ్చిపిచ్చియు వెఱ్ఱి యెతిమత పైత్యము
గొడ్రాలునత్తియు గుబలకమ్మ
మందమతిమూఢత్వ మరుపువంగియురంకు
తొట్టిమొఱ్ఱియుబొల్లి దొంగతనము
కఠినముదుర్మార్గ కపటంబులివిగల్గు
పాతకకర్మకులభ్య ఫలితమిదియు

తే॥ అగరెయీకపటనాటకం బరసిమాడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మఃసమ్మతినారాయ ణార్యనిన్ను

సీ॥ శాంతశమదమంబు సత్యంబునుగుణంబు
సిరియుసంపదమంచి శివునిభక్తి
నిశ్చయముఆనంద నిపుణతనిష్కపట
నీమంబువ్రతములు నిత్యమానంద
భూతదయాజ్ఞాన పుణ్యదానంబులు
భేవరహితముచాల భీదరక్ష
దేహసౌందర్యంబు తెంపునుధైర్యంబు
పుణ్యకర్మకుఫలము పుడమినిదియె

తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్ను

సీ॥ యీడపగాలికి నీతాకురాలునా
చలిగాలికోఁకునా చట్టురాయి
ఊఁగగల్గునె మాను ఉపతపూపులతోడ
గాలక బోవునెగ జమ్ము శునకమునకు
ముక వోవునెగిరి తెగరుటాకులతోడ
వెళ్లబారునె తరుల్ వెండికరచి
చేంతో విసరంగ చమురునే మేఘంబు
భూమి చేయుకనలునె పురియు వాగ్వ
హాత్రసేసైన అపరాధ హానిగొనుపుడు
చలనము వకునె పహాంచుము తాలగబోడు
కోటకోకట్టారు యీతీరు కదురుసనగ
ఆర్తసమ్మతి నారాయణ శౌర్యనిమ్న 78

సీ॥ అలహాంక్రంద్రన కాగాధినందనుం
డెట్టెయ్యెన మిత్ర డెంచిమాడ
నలు డెంకోసనిమిత్ర డనిభానమందున
గొల్లెయ్యెనో కష్ట మెంత చెప్ప
గోపన్నకునమిత్రు గొప్పగాతానుష్ట
డెట్టెయ్యెనో కష్ట మెంత చెప్ప
సారంగ సేను లంపె జనసంచు చిత్రాంగి
నెట్టెయ్యెనో కష్ట మెంత చెప్ప

తే॥ తన్నులేకున్న తిన్నని డెందిలేదు
గానతిత్పని మిత్రుగా గాంచపలయు
శాంతమున నెట్టెండెదయోపో జగతియనగ
ఆర్తసమ్మతి నారాయణ శౌర్యనిమ్న 79

సీ॥ నూతిబెజ్జమునందు జొప్పించవంటెను
సాధ్యంబుగాదయ్య జగతియందు
గోవుపాలనుపిండి గోసంటికెక్కించ
సాధ్యబుగాదయ్య జగతియందు
తనకుగల్గినమతుల తనలోననిమిడింప
సాధ్యంబుగాదయ్య జగతియందు
కోటివెల్లువత్రిప్పి వెనుకకునడపించ
సాధ్యంబుగాదయ్య జగతియందు
తే॥ షడ్గుణంబులువీటితో సమముగాదె
గుణములారుటనిలయందు కూల్చివేయ
జన్మరహితంబునిలయందు జయమనంగ
ఆత్మనవిస్మృతి నారాయణార్యనిన్ను॥ [illegible]

సీ॥ బ్రహ్మాండమంతయు పాలించుపరమాత్మ
జీవుడనేనంచు చెప్పగలిగె
ఆనందమునునెపుడు అనుభవించెడిబ్రహ్మ
జీవనిదుఃఖబు అందగలిగె
రూపనామములేని రూపాంతకుండిల
ఖండరూపములెత్తి గడుపగలిగె
ఏవికారములేని యేకాత్ముఁడుండిల
అఖిలవికారంబు లంటగలిగె
తే॥ తెలిసితెలియనివారికి తెగనిగాడవ
తెలియవలనయ్యగురునిచే తేటపడగ
తెలియనటువంటివారికి తిక్కయనగ
ఆత్మనవిస్మృతి నారాయణార్యనిన్ను [illegible]

సీ॥ అయోధ్యాధ్యనిడి రాము డడవి కేగినరీతి
　　పరిపూర్ణమిడియాత్మ బయలుదేర
నళరాజు నిషధుపట్న నమ్మికొలచినయట్లు
　　అజ్ఞానమునకొగ్గి ఆత్మయుండె
చండాలుడాహరిశ్చంద్రుదిట్టినయట్లు
　　నాత్మయింద్రియములకు నణగియుండె
శివరూపమును మాసి దక్షుని కైవడి
　　ఆత్మమాంసపు దేహ మందగలిసె
తే॥ నళుడు తన రాజ్యపదవికి నరగినట్లు
మరల మహి నేలు హరిశ్చంద్రు మాదిగాను
జరుగవలెనయ్య యిహ మిడచి సత్యమనగ
ఆత్మ నమ్మితి నారాయణార్యనిన్ను॥ 82

సీ॥ మహిమీదభాషలు మతము లెన్నగ మనకు
　　తరముగాదిలలోన తరచిచూడ
కన్నడమింగ్లీషు ఘనతురకము తెనుంగు
　　అలవసంస్కృతభాష లవనిలోన
శివబౌద్ధపాషండ శ్రీవిష్ణుమతములు
　　క్రైస్తుమహామ్మదు క్రమము గాను
రామానుజాహిందు రాజమతములు యంచు
　　పలుకుజనులకు లేదు పరమపదవి
తే॥ యిట్టిమత భాషలిలయందు యెంచలేరు
మతము లెన్నయినగుణముల మాన్పలేవు
మతము లేనట్టి దేజ్ఞాన మహిమయనగ
ఆత్మ నమ్మితి నారాయణార్యనిన్ను॥ 83

సీ॥ మనసునిలుకడకేరు మార్గంబుగనుగొన్న
యితరమతములతాను యెంచబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
అనృతంబులనాడ నరుగబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
అన్యజీవులజంప నరుగబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
తనువుశృంగారంబు తాల్చబోడు
తే॥ కానిటువంటిదారిని గాంచువారె
పెద్దలగుగాని తరుల పిలువరాదు
అనుభవంబునుమాటల కందదనగ
ఆత్మనమ్మిత నారాయ ణార్యనిన్ను॥ 84

సీ॥ పంచభూతమువల్ల పంచేంద్రియములాయె
పరగనైదునుప్రవ పంచమాయె
కన్నుముక్కునునోరు కర్ణంబుకాయంబు
పంచాక్షరనుచును పలుకుబుధులు
పంచాక్షరమునెప్డు పఠనచేయుచునుంటె
అయిదునుతమచేత అణుగగలవు
అయిదునొకటిగజేయ అతడెపోజగజెట్టి
పట్టినయాపట్టు పట్టవలయు
తే॥ యిట్టిమర్మంబుతెలియుట కిలనుజనులు
భూతిరుద్రాక్షజడలను పొందుగోరు
వున్నలేకున్ననొకటైయెవుండుననగ
ఆత్మనమ్మిత నారాయ ణార్యనిన్ను॥ 85

సీ॥ రుద్రాక్షలకుజ్ఞాన రూపంబుకలదన్న
గజరాజురుద్రాక్ష గట్టలేదు
భూతిబూసినజ్ఞాన పూర్ణులౌననియన్న
సారంగధరుడెప్డు సలుపలేదు
జడలుపెంచుటవల్ల జన్మరహితంబన్న
జనకజాదేపాటి జడలుపెంచె
కాషాయములవల్ల కల్గుమోక్షంబన్న
కట్టెనామార్కండు ఘనుడుముందు
తే॥ కోర్కెతో వేయువేషంబు కుటిలమన్న
తనకుదావచ్చువేషంబు తాల్చవలయు
కపటవేషంబునిజమును గాంచదనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను ౮౬

సీ॥ అత్తమామనుదిట్టి అవనిబ్రతుకుటకన్న
వసనాభిదినిజీవ మొదలవచ్చు
మగనిమఱదులదిట్టి మసలుచుండుటకన్న
భక్షించగన్నేరు పప్పుమేలు
అన్నదమ్ములదిట్టి అవనిబ్రతుకుటకన్న
పురివేసుకునిభువి నొరుగవచ్చు
స్వాహాత్ములనుపేర బరగుచుండుటకన్న
పరులెరుగకనుభావి బడుటమేలు
తే॥ పురుషస్త్రీజాతులెవరైన పుడమినిట్టి
జీవనముగోరినిలనుండు జీవికన్న
త్రాగుటయుమేలువిషమును ధరణియనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ ౮౭

సీ॥ శివశివా శివశివా శివశివాయనువారు
శివలోకమందునా వెలుగుచుండు
హరిహరీహరిహరీ హరిహరీయనువారు
వైకుంఠపురమునా వరలుచుండు
రామరామా రామ రామయ్యాయనువారు
పుణ్యలోకమానందు పొరలుచుండు
కృష్ణకృష్ణాకృష్ణ కృష్ణయ్యాయనువారు
విష్ణులోకమునను వెలయుచుండు
తే॥ జగతిలోపలగలయట్టి జనులలోన
నెవ్వరైననుసీరీతి నెఱుగగల్గి
భజనచేసీనసౌభాగ్య పదవియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ ౮౩

సీ॥ భక్తులగాపాడి పదపులిచ్చెడిదివ్య
నారాయణెల్లప్డు నమ్మరయ్యా
సాధులగాపాడి సౌఖ్యంబులిచ్చెడి
నారాయణెల్లపుడు నమ్మరయ్యా
దాసులగాపాడి ధరిచేర్చుదేవుడు
నారాయణెల్లపుడు నమ్మరయ్యా
కవివరులగాపాడి కరుణజూచెడిస్వామి
నారాయణెల్లపుడు నమ్మరయ్యా
తే॥ భాగ్యభోగంబులిలగోరు పాపజనులు
మోక్షమనపెద్ది నెరుగరు మూఢజనులు
కష్టైకదతేజమార్గంబు గాంచరనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను ౮౪

సీ॥ కోడిపెట్టతో సమము గురువుగా నెంచుచు
కోడిపిల్లలు శిష్య కోటులెంచు
వేదవాక్యముల నిడి వెయువుదిబ్బలుత్రవ్వ
తమపిల్లలకునిచ్చు తత్వబోధ
అజ్ఞానమను గద్ద నటుదూరమున జూచి
భద్రమని పిల్లలకు భయముదీర్చి
ప్రియమొచ్చినతోడ పారదోలును గాని
పిల్లగద్దకుమధ్య పెట్టబోదు
తే॥ మంచిహితగురువు శిష్యుల మహిని గాంచి
కలిగి స్వాత బుద్ధిపరమును గాంచువరకు
విడడు సద్గురువు నీ వెరుగుమనగ
ఆత్మవిస్మృతినారాయ ణార్యనిన్ను 90

సీ॥ రాజ్యంబులేలిన రాజులందరుయేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
గ్రంథంబులన్నియు కల్పించుకవులేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
మాటతప్పనియట్టి మహిపతులేరయ్యా
మనముచ్చటలుయెంత మానరయ్యా
వెయ్యేండ్లుబ్రతికిన వేత్తలందరుయేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
తే॥ అట్టిమహానీయులందరు అరగినారె
మాలపోలికివూరిలో మాటలేల
అనెడి సామ్యంబుమనబ్రతుకు అరయుమనగ
ఆత్మవిస్మృతినారాయ ణార్యనిన్ను 91

సీ॥ కాళ్లు చేతులు లేని కరిమొండెమైనను
బ్రతుక జూచును యోరి బహుదినాళ్లు
సిరిసంపదలు పోయి చీకాకుపడుచున్న
బ్రతుక జూచును యోరి బహుదినాళ్లు
తినుటకన్నము లేక తిరుప మెత్తుచునున్న
బ్రతుక జూచును యోరి బహుదినాళ్లు
ఐశ్వర్యమును బోయి అపకీర్తిపాలైన
బ్రతుక జూచును యోరి బహుదినాళ్లు
తే॥ యిదియె జన్మంబునకు నౌర హేతువయ్యె
యింత తాపత్రియమె గాని యిడదుయమాదు
చచ్చువారలు వూరకె చావరనగ
ఆత్మవిమ్మృతి నారాయణార్యనిన్న 92
సీ॥ కులకాంతశయ్యపై కూడియుండెడివేళ
పాలుమాలిక చేయు పాడునిద్ర
పరస్త్రీల శయ్యపై పవ్వళించినయపుడు
అంతులేదురనిద్ర అంటరాదు
పద్మాసనము వేళ పరమాత్మ స్మరియింప
అప్పుడె మొగపించు ఔర నిద్ర
చోరత్వమున కెళ్లి సొత్తు లేదకడి వేళ
భస్మమై పోవు నా పాడు నిద్ర
తే॥ జ్ఞానమునకు నజ్ఞాన కాండమునకు
మంచిమాటకు నిల చెడ్డ మాటలకును
చలము గలదన్ని వి రెండు సరతులవగ
ఆత్మవిమ్మృతి నారాయణార్యనిన్న 93

సీ॥ బాల్యమందునయాట పరుగులెత్తుచునుండు
తీరికెప్పుడులేదు తిక్క మనస
యౌవ్వనంబునస్త్రీల యాగడంబులనుండు
తీరికెప్పుడులేదు తిక్క మనస
కౌమారమునగల్గు కర్మసంసారంబు
తీరికెప్పుడులేదు తిక్క మనస
వార్థిక్యమందున పణకుగొణుగుచునుండు
తీరికెప్పుడులేదు తిక్క మనస

తే॥ యిట్టిజన్మంబునందజ్ఞాన మిడువకున్న
తీరికెంకెప్పుడుండునే తిక్క మనస
మంచిగలిగించుగురుచెదుక మార్గమునగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను

సీ॥ కవిత్రవ్రాసినుతికెక్కి ఘనతబొందినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
రామకోటియువ్రాసి రామభజనలుచేయ
మనసునిలుకడలేక మంచిలేదు
అమరనిఘంటువు అరమెరిగినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
గోదానభూదాన కోట్లుచేసినగాని
మనసునిలుకడలేక మంచిలేదు

తే॥ కోర్కెతోచేయుధర్మంబు గొప్పదైన
కొద్దిఫలితంబుమాత్రము కూడివచ్చు
భగవతార్పితముగజేయ ఫలమనంగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను

సీ॥ చీట్లాటపైమది శివునియందుంచిన
చిక్కదా మోక్షంబు చిటికెలోన
పరస్త్రీలపై ప్రేమ పరమాత్మపైనుండ
చిక్కదా మోక్షంబు చిటికెలోన
గృహకృత్యములయాశ గురునియందుంచిన
చిక్కదా మోక్షంబు చిటికెలోన
ఐశ్వర్యములదయ ఆత్మయందుంచిన
చిక్కదా మోక్షంబు చిటికెలోన

తే॥ చోరుడొక్కడుకీలదంబు చొచ్చువేళ
యెంతజాగ్రత్తనుండునో యెరిగినీవు
యింద్రియంబులనారీతి యెరుగుమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిష్ఠ॥ 96

సీ॥ సతిసుతులపోషించ సకలపాపముజేయు
చచ్చిపోయినవెనుక చాకు టెవరు
ధనధాన్యములుబహు తాపంబునను దాచు
తానుచచ్చినవెనుక దాచు టెవరు
ప్రాణస్నేహితులంచు బహుసంతసమునుండు
జీవమిడిచినతోడ స్నేహ మెవరు
భార్యతప్పులుచేయ పగబట్టిసాధించు
పరలోకమునకేగ భార్యయెట్లు

తే॥ అష్టబంధనలోకట్టె నారమాయ
పక్కబంధనమిడదీయు పరకుచాల
కష్టమికలేదుసులభంబు గాంచుమనగ
ఆత్మసమ్మతినారాయ ణార్యనిష్ఠ [illegible]

సీ॥ ఆలుపిల్లలుతనకు అంగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
అన్నతమ్ములుతనకు అంగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
సిరిసంపదలుబోయి చిక్కులొచ్చినతోడ
సంసారమదిగొప్ప సాగరంబు
ఓదతనముననభాగ్య పేరాసగలిగిన
సంసారమదిగొప్ప సాగరంబు

తే॥ సప్తజలధులనీదియు దైవవచ్చు
యిట్టిసంసారమొకఘంటయీదరాదు
ధనమయాకష్టమును దీర్ప దైవమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను ౪౯

సీ॥ కాశిరామేశ్వరం కాళహస్తియుకంచి
తిరుపతయరుణాచల తిరువళూరు
శ్రీశైలవిరుపాక్ష శ్రీపండరీపురి
సంఘంబుమధురయు తుంగభద్ర
పాపవిమోచనా బదాచిలంబును
త్రిపురాంతకముకోటి తీర్థవాది
శ్రీరంగమయోధ్య శ్రీరామతీర్థంబు
మాగిరిగిరివ్లి గంగయమునగ

తే॥ తిరిగిచూచుటమంచిదే తెలివిగల్గి
యేమియీస్నానఫలితంబు యేమియుంచు
రెండుకేర్పరచిరో పెద్ద లెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను ౫౦

సీ॥ రాచకురుపులు మేహ వ్రణగండులును లొట్ట
గజ్జిదురదయు పైత్య గావరమును
తలనొప్పి జ్వరములు దామరకజ్జలు
కడుపునొప్పియు కర్ణ కంఠకలక
కీళ్లనొప్పులు లూట్లు కసురుపోటు మూలలును
మలబద్ధకము చురుకు మడిమిపోట్లు
పెద్దరోగము చప్పి పిత్తవాతంబులు
కాళ్లనొప్పులు పోడలు కుళ్లుదిండ్లు

తే॥ చీము నెత్తురు మాంసంబు చేరినట్టి
యిట్టి జన్మంబుపై మోహ మెంతగలిగె
మత్తునిదువశకునిది దెలియ మరుగుయనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 100

సీ॥ ధనముసంపాదించి ధరమేటియౌనన్న
అలకుబేరునికన్న అధికమున్నె
చదువుచదివియు జగతి సాధించవలెనన్న
శారదతో సాటి చదువబోరు
సౌందర్యమునచేను జగతికెక్కువయన్న
మన్మథుసరిరూపు మహిని లేరు
భుజబలాఢ్యముచేత భువి నేలెదమన్న
సమయకుందునె కాలయముని చేత

తే॥ ధనము శౌర్యంబు చదువుకు ధరణిలోన
అధికుడని చెప్పలోకంబు అంతులేదు
వరగ ప్రహ్లాదపదవియే పడసియనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 101

సీ॥ ధనధాన్యములమది తగులకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
అనలికనకముపెండి కాశనిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
వాదువీరనునట్టి వైరమిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
జింహాగుహ్యాము రెండు చెదరకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
తే॥ యిదియెఅజ్ఞానమనునట్టి దిలనుమాయ
జీవుడనుపేరుదీనికే చెలగుచుండు
వీటివిడిపించదేవుడై వెలయునవగ
ఆత్మనమ్మ్రతి నారాయ ణార్యనిన్ను 102

సీ॥ మంచిమాటలు బైట మాట్లాడగనువచ్చు
కపటంబుమదిలోన కలుగవచ్చు
పరులకుధర్మంబు బాగ జెప్పగవచ్చు
తామబీదలగొట్టి తరుమవచ్చు
శాస్త్రపద్ధతులంత చదివిచెప్పగవచ్చు
తానునుగుణములేక తప్పవచ్చు
గురుపుత్రులటంచు కులుకుచుండగవచ్చు
జారచోరములెల్ల జరుపవచ్చు
తే॥ మాటలెప్పుడు కపటంబు మాన్పలేవు
చదువులెప్పుడు గుణముల చంపలేవు
వకరకొరకేయు వేషంబు వలదనంగ
ఆత్మనమ్మ్రతి నారాయ ణార్యనిన్ను 103

సీ॥ మేమధికమంచును మిట్టిపడువేళను
మరణంబులేకుండ మానగలరె
మేమధికమంచును మిట్టిపడువేళను
మలమూత్రములురాక మానగలరె
మేమధికమంచును మిట్టిపడువేళను
మాంసదేహమువీడ మానగలరె
మేమధికమంచును మిట్టిపడువేళను
ఇంద్రియవ్యాపార మీడగలరె
తే॥ జననమరణంబులంనుసర్వ జనులకొకటె
అగ్నినీరుకువృధివికి అంటులేక
నరులకంటనసాధులు నగుదురనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 104
సీ॥ మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
చూపుతక్కువగాక చూడునపుడె
మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
కరచరణములుపుష్టి గలుగునాడె
మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
చెవులకుశబ్దంబు చేరునాడె
మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
తెరుపుమరుపులులేక తిరుగునాడె
తే॥ పూతకర్రయుచేపట్ట కుండునాడె
పక్కమంచంబులోచేర కుండునాడె
మేలుకొన్నవాడుజగమున మేటియనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 105

సీ॥ లాలిపాదవరదివ్య లాలిపాదవేదిక
లాలినారాయణా లాలియంచు
లాలిభక్తులపాల లాలిరత్నముమాల
లాలినారాయణా లాలియంచు
లాలివరములదాతవు లాలిగురువులగురువు
లాలినారాయణా లాలియంచు
లాలిముక్తికిదాత లాలియుక్తికిదూత
లాలినారాయణా లాలియంచు

తే॥ లాలిమోపరమానంద లాలిలాలి
లాలిపరిపూర్ణగుణనిధి లాలిలాలి
అనెడిపుణ్యులుమోక్షాని కర్హులనగ
ఆత్మసమ్మితినారాయణాఖ్యనిన్ను 106

సీ॥ అజ్ఞానమునుబాపి ఆనందమొసగెడి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జీవభావముబాపి చెలగిబ్రహ్మముజూపు
గురుస్వాములారతి కొనుడుకొనుడు
పూర్వవ్యాధిశోకంబు వుపముదెల్పెడిస్వామి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జన్మరహితముగల్గ జాడదెలిపెడిదేవ
గురుస్వాములారతి కొనుడుకొనుడు

తే॥ కొనుడువోస్వామిహారతి కొనుడుకొనుడు
పద్చకర్మాగమునుమాయ బ్రజ్ఞయుబడి
పల్లెరమునందుహారతి పట్టుమనగ
ఆత్మసమ్మితినారాయణారనిన్ను 107

సీ॥ పెనుమల్లివంశంబు మునిపాల గోత్రంబు
పంటకులంబున పరగుచుండు
రమణసుబ్బారెడ్డి క పూంబకును నేను
ఆగ్రాత్మజుడ నూర, యాఖ్యుడగుదు
నారాయణార్యనీ పేర నీశతకంబు
గావించితినిగాని కవిని గాదు
గురువు చెప్పినమాట మరలి చెప్పితి గాని
గొప్ప మెప్పులుగోరి చెప్పలేదు
తే॥ వాదభేదంబు క్రోధంబు వదలువరకు
నేను నీవను తత్వంబు నిలుచువరకు
దేవ యీ శతకమున్నీవు గావుమనుచు
అర్పణమ్మిడితి నారాయణార్యనిన్ను

శ్రీ

(నారాయణార్య శతకము)

సంపూర్ణము



సింహపురి ముద్రాక్షరశాల, నెల్లూరు.